క్లుప్తంగా

మండల వైద్యాధికారిగా క్రాంతి



వాజేడు: మాతా శిశు సంరక్షణ వాజేడు మండల వైద్యాధికారిగా రాచర్ల క్రాంతి నియామకమయ్యారు. మండల పరిధిలోని వాజేడు, పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఆయన పని చేయనున్నారు. నియామక పత్రాన్ని మంగళవారం వాజేడు వైద్యాధికారి మహేందర్‌కు ఇచ్చి విధులు స్వీకరించారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

మంగపేట: ప్రభుత్వ భూములను ఆక్రమించి ఇళ్లు నిర్మించుకుని 2020 జూన్ 02 నాటికి నివాసం ఉంటున్న వారు రెగ్యులరైజ్ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం ఈనెల 31 వరకు గడువును పొడిగించినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు తగిన ఆధారాలతో ఈనెల 31లోపు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

నేడు అవగాహన సదస్సు

కన్నాయిగూడెం: మండలంలోని విద్యుత్ ప్రమాదాల నివారణపై నేడు(బుధవారం) ఉదయం 10 గంటలకు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఏఈ స్వామి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, యువకులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పరామర్శ

ఏటూరునాగారం: మండలంలోని జీడివాగు వద్ద వాహనం బోల్తా పడిన ఘటనంలో మృతి చెందిన ఎస్సై ఇంద్రయ్య, డ్రైవర్ రాజు కుటుంబాలను సర్పంచ్ ఈసం రామ్మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు, పీఏసీఎస్ డైరెక్టర్లు మాదరి రామయ్య, వంగపండ్ల రవి మంగళవారం పరామర్శించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ శ్రీనివాస్‌లను పరామర్శించారు.

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన వీణవంక గణేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను జెడ్పీటీసీ గొర్రె సాగర్ మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పూర్ణచందర్‌రావు, జూకల్ సర్పంచ్ పుట్టపాక మహేందర్, పీఏసీఎస్ డైరెక్టర్ గుర్రం మహేందర్, నాయకులు పిట్ట సురేష్, కట్కూరి నరేందర్, పక్రుద్దీన్, నవీన్ ఉన్నారు.

ఆర్థిక సాయం



టేకుమట్ల(రేగొండ): రేగొండ మండలంలోని చెన్నాపూర్ గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన కూచన సుగణమ్మ, సతీష్, గణేష్‌లు పలు కారణాలతో ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి మంగళవారం జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు ఐలి మారుతి, కట్ల జగన్, పోశాల రాంబాబు, కొత్తపల్లి రాజు, అశోక్, అనిల్, సంపత్, రాకేష్, బాలకృష్ణ, సంతు, నీరజ్‌సాకేత్, వార్డు సభ్యులు సయ్యద్‌గాలీఫ్, గుండెకారి గణేష్, తదితరులు ఉన్నారు.

నివాళి

మహదేవపూర్: మండలంలోని బెగుళూర్ మాజీ సర్పంచ్ ఆకుల నారాయణ మృతి చెందాడు. దీంతో మృతదేహానికి పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా యువనాయకుడు రాకేష్ ఉన్నారు.

పోడు పట్టాలు అందించాలి

ములుగు రూరల్: గిరిజన రైతులు సాగు చేసుకొని జీవనం కొనసాగిస్తున్న పోడు భూములకు ప్రభుత్వం పట్టాలు అందించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొంది రాజేష్ అన్నారు. మండలంలోని రాయినిగూడెంలో నిర్వహించిన ఆదివాసీ గిరిజన సంఘం మండల మహాసభను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్నవరం చెరువు ముంపునకు గురవుతున్న భూములకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. కాస్తు కబ్జాలో ఉన్న పోడు రైతులకు పట్టాలు అందించాలని, గిరిజన హక్కులను కాపాడాలని అన్నారు. గిరిజన హక్కుల సాధన కోసం ఈ నెల 5, 6న భద్రాచలంలో జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ముందుగా ఆదివాసీ గిరిజన సంఘం జెండాను గ్రామ పంచాయతీ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు తవిటి నారాయణ, మంకిడి కృష్ణ, లింగస్వామి, రవికుమార్, ముత్తారావు, తదితరులు పాల్గొన్నారు.



ములుగు రూరల్: మాట్లాడుతున్న గొంది రాజేష్

కన్నాయిగూడెం: ఆదివాసీ గిరిజన మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆదివాసీ జిల్లా నాయకుడు చిరంజీవి పిలుపునిచ్చారు. మండలంలోని చిట్యాల, భూపతిపురం, మల్కపల్లి గ్రామాల్లోని ఆదివాసీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంగళవారం చిరంజీవి మాట్లాడారు. ఆదివాసీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలన్నారు. భద్రచలంలో 5, 6న చేపట్టే మహాసభలకు తరలివాలన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మధు, వీరన్న, సురేష్, చాట్ల నర్సింహారావు, సుధాకర్ తదిరులు పాల్గొన్నారు.

కోలాట బృందాలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న నాయకులు



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై

వెంకటాపురం(ఎం): మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో గల కోలాటం బృందాలకు నాంచారమ్మ జాతర కమిటీ ఆధ్వర్యంలో చీరలు పంపిణీ చేశారు. రామాంజాపురం గ్రామంలో మే 5న నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతరకు తరలివచ్చే కోలాట బృందాలకు ఆలయ కమిటీ చైర్మన్ రాజు ఆదేశాల మేరకు గ్రామంలో తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్ల కొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్, గౌరవ అధ్యక్షుడు కేతిరి సారయ్య చేతుల మీదుగా చీరలు అందించారు. అదేవిధంగా నాంచారమ్మ వేషధారణతో కనిపించే యువతులు కేతిరి ఇందూజ, పాలకుర్తి వైష్ణవిలకు బట్టలను అందించారు. ఈ కార్యక్రమంలో నాంచారమ్మ భక్తులు కేతిరి రాధిక, పాలకుర్తి జ్యోతి, కేతిరి రాజమ్మ, కేతిరి పోచమ్మ, కోలాట బృంద సభ్యులు జాడి సమ్మక్క, బీరెల్లి సారమ్మ, జెరిపోతుల విజయ, అంబాల రాధ, కంతి లక్ష్మి తదితరులున్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మండలంలోని రామాంజాపురంలో ఈ నెల 5న నిర్వహించే ఎరుకల నాంచారమ్మ జాతర వాల్‌పోస్టర్‌ను ఎస్సై తాజుద్దీన్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకోవాలన్నారు. భిక్షపతి, పల్లకొండ భాస్కర్, కోశాధికారి పాలకుర్తి సురేష్ ఉన్నారు.

విరాళం అందజేత



విరాళం అందజేస్తున్న చక్రధర్‌రావు

ఏటూరునాగారం: మండలంలోని శంకరాజుపల్లి బొడ్రాయికి కమిటీకి రూ.50వేలు బీఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ కాకులమర్రి చక్రదర్‌రావు, బీఆర్ఎస్ నాయకుడు ప్రదీప్‌రావు మంగళవారం విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ముకుందరావు, సమ్మయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అలాగే రామన్నగూడెం బొడ్రాయి నిర్మాణానికి బొడ్రాయి కమిటీకి రూ.50వేలను కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు(లక్ష్మణ్‌బాబు) ఆధ్వర్యంలో చక్రదర్‌రావు అందజేశారు.

బస్ పాస్‌ల పంపిణీ



బస్‌పాస్‌లు అందజేస్తున్న నగేష్

ఏటూరునాగారం: మండలంలోని కోయగూడ ఎల్లాపురం పంచాయతీ పరిధిలోని దివ్యాంగులకు మంగళవారం పంచాయతీ కార్యాలయంలో ఆర్టీసీ సంస్థ వారి ఉచిత బస్ పాస్‌లను ఉప సర్పంచ్ గార నాగేష్ అందజేశారు. ఆర్టీసీ 2డిపో మేనేజర్ సురేష్, అసిస్టెంట్ మేనేజర్ జోష్నా, ఆర్టీసీ సిబ్బంది శంకర్, తిరుపయ్య సహకారంతో అందించామని నగేష్ తెలిపారు.

తల్లిదండ్రులను క్షోభకు గురిచేస్తే చర్యలు



మాట్లాడుతున్న ఎంపీపీ పంతకాని సమ్మయ్య

కాటారం: జన్మనిచ్చి ప్రయోజకులుగా చేసిన తల్లిదండ్రులను క్షోభకు గురి చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎంపీపీ పంతకాని సమ్మయ్య అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమ చట్టం-2007పై కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ శంకర్‌నాయక్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం చట్టంలో పేర్కొనబడిన అంశాలను అధికారులు, ప్రజాప్రతినిధులకు ఈ అవగాహన సదస్సులో పలు శాఖల అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. తల్లిదండ్రులను భారంగా భావించి వృద్ధుల పేరిట వదిలించుకోవాలని పలువురు అనుకోవడం సిగ్గుచేటన్నారు. ఎన్ని జన్మలెత్తిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేనిది అని అలాంటి తల్లిదండ్రులను ప్రస్తుత కాలంలో శారీరక, మానసిక క్షోభకు గురి చేయడం సభ్యసమాజం తలదించుకోవడమే అని పేర్కొన్నారు. తల్లిదండ్రులను పట్టించుకోకుండా హింసకు గురిచేసే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని ఎస్సైని కోరారు. తల్లిదండ్రుల బాగోగులు చూడని కొడుకులు, కూతుళ్ల పేర్లపై ఉన్న ఆస్తులను తిరిగి వారి తల్లిదండ్రుల పేరుమీదుగానే నమోదు చేయాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. వయోవృద్ధులు, తల్లిదండ్రుల సంక్షేమ చట్టాలు, వారి ప్రాధాన్యతపై గ్రామగ్రామాన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, తహసీల్దార్ జీవాకర్‌రెడ్డి, ఎస్సై శ్రీనివాస్, సీడీపీఓ రాధిక, డీసీపీఓ వెంకటస్వామి, సూపర్‌వైజర్లు అరుణ, వీణ, ఏపీఎం లవకుమార్, పలు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్‌లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఎస్సై అరుణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించడం, ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని, ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు అందించాలన్నారు. పోలీసులకు సమాచారం అందించకుండా కొత్తవారికి ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించకూడదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

టేకుమట్ల(రేగొండ): గ్రామాల్లో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ వేణుచందర్ అన్నారు. మంగళవారం రేగొండ మండలంలోని దమ్మన్నపేటలో ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాల వల్ల గ్రామస్తులు ధైర్యంగా ఉండవచ్చని, ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అన్నారు. గ్రామాల్లోని కూడలీలలో, రద్దీ ప్రాంతంలో, గ్రామ ప్రారంభం, చివరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎవరైనా అనుమానిత వ్యక్తులు గ్రామంలోని వచ్చి అసాంఘిక కార్యక్రమాలు, చోరీలకు పాల్పడితే సులభంగా గుర్తించవచ్చని అన్నారు. అలాగే వ్యాపారులు వ్యాపార సముదాయాలలో కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎలాంటి దొంగతనాలకు తావులేకుండా ఉండవచ్చని అన్నారు. త్వరలోనే మండలంలో మొత్తం 37 గ్రామ పంచాయతీల్లో అందరి సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి, నేర రహిత మండలంగా మార్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాస్‌రావు, ఎంపీటీసీ, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ వేణుచందర్

ప్రత్యేక పూజలు

గణపురం: మండలంలోని పరుశరాంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన అభయాంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారయణ రావు మంగళవారం హాజరయ్యారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉడుత రవీందర్, నాయకులు సమ్మిరెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఐక్యతకు పాటుపడాలి

ములుగు రూరల్: మాదిగ జాతి ఐక్యతకు యువత పాటుపడాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. మంగళవారం మండలంలోని దేవగిరిపట్నం, పత్తిపల్లిలో మిషన్ 50 డేస్ కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ సందేశాన్ని పల్లెలకు చేరవేయడమే లక్ష్యమని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ధోరణిని యువతకు తెలియజేశారు. మాదిగ యువత అగ్రకులాల పార్టీల జెండాలను మోయడం మాని దండోరా జెండాను పట్టి జాతి చైతన్యానికి పాటుపడాలని అన్నారు. ఎమ్మార్పీస్ నాయకులు కరుణాకర్, ఎమ్మెస్పీ నాయకుడు మడిపెల్లి శ్యాంబాబు, కడారి సాంబయ్య, రవీందర్, అమ్మపాట తిరుపతి, రేలా కుమార్, అనిల్ మాదిగ, మల్లయ్య, సిద్ధార్థ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సతీష్ మాదిగ

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అప్పారావు, రమేష్

మంగపేట: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే మద్దుతు ధర లభిస్తుందని ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ రమేష్ అన్నారు. మండలంలోని నర్సింహాసాగర్, మల్లూరులో సెర్ప్(డీఆర్‌డీఏ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జ్యోతి మండల సమాఖ్య ఐకేపీ ఏపీఎం అప్పారావుతో కలిసిన ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు అమ్మి మోసపోవద్దన్నారు. కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో మంగపేట ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరెందర్, ఐకేపీ సీసీ శ్రీను, ఏఈఓ భావన, స్థానిక రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆరోగ్య పరీక్షలు

ఏటూరునాగారం: మండల కేంద్రంలోని ఆకులవారి ఘణపురం 3వ సబ్‌సెంటర్‌లో ఆరోగ్య మహిళా క్లినిక్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మహిళలకు పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ సుమలత తెలిపారు. ఆరోగ్య మహిళా క్లినిక్‌లో 8 రకాల పరీక్షలు మహిళలకు చేసి ఉచితంగా చికిత్సలు, మందులు అందజేస్తున్నామన్నారు. శస్త్ర చికిత్సలు, మెరుగైన చికిత్సల కోసం రిఫర్ చేస్తున్నట్లు తెలిపారు. సీహెచ్ఓ శారద, ఏఎన్ఎంలు గీత, సుగుణావతి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఏటూరునాగారం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మండల వైద్యాధికారి డాక్టర్ సుచరిత అన్నారు. మండలంలోని కోయగూడ ఎల్లాపురం పంచాయతీలోని రాంనగర్ గ్రామంలో మండల వైద్యాధికారి ఆధ్వర్యంలో మంగళవారం డ్రైడేను నిర్వహించారు. ఇంటింటా తిరుగుతూ గోలాల్లో నీటినిల్వలను పారబోయడం, పాత వస్తువులను తొలగించడం, దోమలు నిల్వ చేరకుండా తగు జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. ఏఎస్ఎం ధనలక్ష్మి, ఆశ వర్కర్ హేమలత, అంగన్‌వాడీ టీచర్ భారతి, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.



నిల్వ నీటిని పారబొస్తున్న వైద్య సిబ్బంది

జేపీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: మాట్లాడుతున్న సంతోష్‌కుమార్

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు(జేపీఎస్) చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారం నాటికి 5వ రోజుకు చేరింది. సమ్మెకు పలువురు నాయకులు, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



మంగపేటలో..



వెంకటాపురం(కె): దీక్ష శిబిరంలో భోజనం చేస్తున్న కార్యదర్శులు



వాజేడు: అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

చిట్యాల: ఇటీవల కురిసిన అకాల వర్షంతో తడిసిన వరి ధాన్యాన్ని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్, పీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలోకి రైతులు తెచ్చిన ధ్యాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. ఇరవై రోజుల క్రితం రైతులు తెచ్చిన ధాన్యాన్ని ఇంత వరకు ఎందుకు కొనటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండలంలోని చల్లగరిగ గ్రామంలో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆయ న పరిశీలించారు. ఒక్కో ఎకరానికి రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు ముకిరాల మధువంశీకృష్ణ, దబ్బెట అనిల్, బండ శ్రీకాంత్, గడ్డం కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, చిలుకల రాయకొమురు, నల్ల రాజిరెడ్డి, బుచ్చి రెడ్డి, గుండ చందర్, జయపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



టేకుమట్ల: నేలవాలిన పంటలను పరిశీలిస్తున్న సత్యనారాయణరావు

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేటలో ఇటీవల వర్షాలతో దెబ్బతిన్న పంటలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో అకాల వర్షాలకు ధాన్యం సైతం తడిసి రైతులు కంటతడి పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, కాంగ్రెస్ యూత్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్‌పాణి, నాయకులు వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, మోతె రాజమౌళి, వంగ ప్రభాకర్, గజి రమేష్, బిక్షపతి, సాయి, సురేష్, యశ్వంత్, రాజు, జంగ మధూకర్, మచ్చ ప్రభాకర్, రైతులు పాల్గొన్నారు.

గణపురం: అకాల వర్షాలతో నష్ట పోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని గండ్ర సత్యనారయణ రావు డిమాండ్ చేశారు. మండలంలోని బస్వరాజుపల్లి గ్రామంలో అకాల వర్షాలతో నేల కూలిన వరి, తదితర పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, ఈదురు గాలులతో నియోజకవర్గ వ్యాప్తంగా వరి, మొక్కజొన్న, మామిడి పంటలు మొత్తం నేలరాలి రైతులు తీవ్రంగా నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, నాయకులు దూడపాక శంకర్, జంగిలి సుధాకర్, కట్ల మల్లయ్య, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

దళితులందరికీ దళితబంధు ఇవ్వాలి

భూపాలపల్లి అర్బన్: రాష్ట్రంలోని దళితులందరికీ దళిత బంధు ఇవ్వాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాచపల్లి భద్రయ్య, జగ్గం కుమారస్వామి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో మంగళవారం డీహెచ్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లా నాయకులు నేరెళ్ల జోసెఫ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా భద్రయ్య, కుమారస్వామిలు హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ కార్యకర్తలకు మాత్రమే వర్తింపచేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్లీనరీ సమయంలో ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడుతున్నారని, ఒక్కొక్కరి వద్ద మూడు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి చెప్పారని తెలిపారు. అవినీతి అక్రమాలకు పాల్పడిన ఎమ్మెల్యే వారి అనుచరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డీహెచ్ పీఎస్ జిల్లా నాయకులు శంకర్, మరాఠీ కాంతారావు, సంధ్య, రవికాంత్, నర్సింగ్, బవుత్ చిరణ్ పాల్గొన్నారు.